# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



గురువారం 04 ఏప్రిల్ ,2024,పేజీలు 10

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


## ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించాలి..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించి ఉపాధి అందించాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్, ధోత్రే అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న వరదనీటి కాలువ మళ్లింపు పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల దీపక్ తివారితో కలిసి కలెక్టర్ పరిశీలించారు కూలీలకు పని చేయు ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులు టెంట్ మెడికల్ కిట్టు తాగునీటి సౌకర్యం ప్యాకెట్లు ఆంటీ ఏర్పాటును పరిశీలించారు. అనంతరం టెంటు మెడికల్ కిట్టు త్రాగునీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు 20 ఏర్పాట్లు పరిశీలించారు  అనంతరం కూలీలతో మాట్లాడుతూ మాస్టర్ రోల్ లో రిజిస్టర్ నిర్వహణ పరిశీలనతో



పాటుగా జాబ్ కార్డుల దానికి వాటి అప్డేట్ విధానాన్ని తెలుసుకొని పలు సూచనలు సలహాలు చేశారు ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న పనులకు తగిన డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు పనుల డబ్బులు జనవరి మాసంలో రావాల్సిన డబ్బులు కూలీలు తెలుపగా మిగతావి తొందరగా అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా తలకు తావల్ ధరించడం అలాగే ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే పనులను సత్వరంగా పూర్తి చేసుకొని ఇంటికి చేరాలన్నారు. వందరోజుల పనులు పూర్తయిన మహిళలకు ఉట్నూరు లో కొమరం భీం కాంప్లెక్స్ లో కుట్టూ శిక్షణ బ్యూటీ పార్లర్ శిక్షణ అందిస్తామని ఆసక్తిగల మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు ఇది మహిళలకు ఉపాధి కల్పించే ఒక మంచి అవకాశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి ప్రాజెక్టు  డైరెక్టర్ సురేందర్ మండల అభివృద్ధి అధికారి సురేందర్ ఏపీ ఓచంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం

**అదిలబాద్ ఏప్రిల్ 03 సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ- పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో  మౌళిక సదుపాయాల అంచనాలను త్వరగా పూర్తి చేయాలి:త్రాగునీటి సమస్య తలెత్తకుండా కుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పాలనాధికారి రాజర్షి షా,అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నెల 4, 5 తేదీల్లో పాఠశాలల్లోని 5 రకాల పనులకు సంబంధించి వాటి యొక్క పనుల అంచనాలను  సంబంధిత ఇంజనీర్స్ , హెడ్ మాస్టర్, వివో ల సమన్వయము తో పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆదేశించారు. అలాగే 6వ తేదిన మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎంపిఒ,ఎం ఇ ఒ, ఎపిఎంఎ ఎ ఎ పి ఎస్ సి,చైర్మన్ వివో లీడర్స్ హెచ్ ఎం లతో వర్క్ షాప్  నిర్వహించి అట్టి నివేదికను సమర్పించాలని సిఈఓ ను ఆదేశించారు.  అంచనాల నివేదిక డి ఆర్డీవో ద్వారా పంపాలని, సూచించారు.



పాఠశాలల వారీగా వివరాలు సేకరించి అంచనాలను తయారు చేసి నివేదిక సమర్పించాలని, కోరారు చిన్న, చిన్న అంచనాలను అనగా విద్యుత్, త్రాగునీరుకి సంబందించి అడ్వాన్సుగా (అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మెన్ )ద్వారా తీర్మానాల పంపితే అడ్వాన్స్ ఇవ్వడం జరుగుతుందని ఈ పనులన్నీ జూన్ 10వ తేదీ లోగా  పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశించారు.అలాగే తాగునీటి ఎద్దడి కొరకు  సమ్మర్ ప్లాన్ తయారు చేయాలని, దీనికి సంబందించి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా ను నియమించడం జరిగిందని, మండలం, మున్సిపాలిటీలో  ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందనీ , గ్రామపంచాయతీ అధికారులు వారికి సంబంధించిన గ్రామాలను తేదీల వారీగా ఒక్కొక్క గ్రామానికి వెళ్లి తాగునీటి సమస్యని పరిష్కరించాలని వారికి కేటాయించిన గ్రామాలను తప్పనిసరిగా వారానికి మూడుసార్లు పర్యవేక్షించాలని .గ్రామాలలో ఎవరైనా సంబంధిత అధికారులు పనిచేయడం లేదని తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమస్యలు ఉన్న హ్యాబి టేషన్ లో వాటర్ కు సంబంధించి మిషన్ భగీరథ వాటర్. బోర్ వెల్, చేతి పంపు, తదితర వాటి అంచనాలను తయారు చేసి నివేదిక సమర్పించాలని . ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, మోటరు ద్వారా నీటిని సరఫరా చేయాలనీ, ఏవైనా మంజూరుకు సంబంధించి అంచనాలు తయారు చేసి పాంపాలని, గ్రామాల్లో ప్రజలు ఎవరు కూడా బావి దగ్గరకు వెళ్లి నీరు తీసుకోకూడదని ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేయాలని  టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.

## జిల్లాలో వడదెబ్బ నియంత్రణపై పూర్తి స్థాయి చర్యలు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి03, సూర్య మేజర్ న్యూస్ :**

వేసవికాలం అయినందున వడగాలులతో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జిల్లాలో వడదెబ్బ నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా అధికారులతో కలిసి అధిక ఉష్ణోగ్రతలు, వడదెబ్బ నియంత్రణ, నివారణ పద్ధతులపై పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారు పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు సరిపడా నీటిని త్రాగాలని, సూర్యరశ్మి నేరుగా పడకుండా గొడుగులు, టోపీలు, కళ్ళజోళ్ళు ధరించాలని, నీటి శాతం అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలని, ఎండ తీవ్రత అధికంగా కలిగిన మధ్యాహ్నం 12 గం॥ల నుండి సాయంత్రం 3 గం.ల మధ్య నీడ ప్రదేశాలలో ఉండాలని, ఎండలో పని చేయడం, ఆటలు ఆడటం, ఎండలో నిలిపి ఉంచిన వాహనాలలో ఉండటం, మద్యం,టీ, కాఫీ, చల్లని పానీయాలు ఇతర హాని కలిగించే ద్రవ, ఘన పదార్ధాలు తీసుకోవడం, చెప్పులు లేకుండా బయట నడవటం వంటివి చేయకూడదని ప్రజలందరికీ తెలిసేలా వివరించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన పరిధిలోని గ్రామాలలో వడదెబ్బపై అవగాహన కల్పించడం బాధ్యతగా తీసుకోవాలని, దాహం వేసినా, వేయకపోయినా సమయానుసారంగా నీటిని త్రాగాలని, పనికి వెళ్ళినప్పుడు, ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా నీటిని వెంట తీసుకువెళ్ళాలని, సన్నని, వదులుగా ఉండే దుస్తులు ధరించాలని, ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళలలో పనులు.. తరువాయి 7లో...

సూర్య www.suryaa.com
గురువారం 04 ఏప్రిల్ 2024

# మాదిగలను రాజకీయంగా భూస్థాపితం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## ఊసరవెల్లిలకు పార్లమెంట్ టికెట్లు -మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

**మంచిర్యాల టౌన్,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పార్లమెంట్ సీటు కేటాయించక పోవడానికి నిరసనగా ఉరివేసుకొని రాస్తా రోకో చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడానికి మాదిగలే కారణం అని అనేక సందర్భాలలో చెప్పిన రేవంత్ రెడ్డి తీర ముఖ్యమంత్రి పీఠం ఎక్కాక దాన్ని కాపాడటం కోసం మాలలకు తలొగ్గి మాదిగలను రాజకీయంగా ఉరి వేయడం జరిగిందన్నారు.వర్గీకరణను అడ్డుకుంటున్న మాల కులానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే మాటలు వింటు తెలంగాణలో పదిహేడు పార్లమెంట్ స్థానాలలో ఒక్క సీటు కూడ మాదిగలకు కేటాయించకుండ మోసం చేస్తుంది.ఊసరవెల్లల పార్టీలు మారుస్తున్న వారికే ఈరోజు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీట్లు కేటాయించింది.అందులో భాగంగానే పెద్దపల్లి పార్లమెంట్ సీటు వివేక్ కొడుకు వంశీకి,వరంగల్ పార్లమెంట్ సీటు కడియం కూతురు కావ్య కి కేటాయించింది.ఇక పోతే నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సోదరుడు మల్లు రవికి కేటాయించింది.కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనకు తెర లేపింది.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకి కాంగ్రెస్ పార్టీ తక్షణమే రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలి లేని పక్షంలో మాదిగలందరు కాంగ్రెస్ పార్టీనీ వీడి సమాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ వైపు నిలబడుతమాన్నారు.కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేయాలని చూస్తే కేసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలకు అన్యాయం చేస్తే పోరాటాలు చేసి మాదిగ జాతికి అండగ నిలబడుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పియస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ,ఎంఆర్పియస్ పట్టణ ఇంఛార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, ఎంఆర్పియస్ మందమర్రి మండల ఇంఛార్జి జీడి సారాంగం మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంఛార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ,మండల అధ్యక్షులు కుషనపల్లి రాజలింగు మాదిగ, ఎల్కటూరి రాజేష్ మాదిగ,రామగిరి రామ్ మాదిగ,అసంపల్లి శివకుమార్ మాదిగ, ఎంఆర్పియస్,ఎంఎస్పి నాయకులు గోగర్ల శేఖర్ మాదిగ,గాలిపల్లి సత్యనారాయణ మాదిగ,చిలుముల రాజుకుమార్ మాదిగ, మాదుగుల రాజుకుమార్ మాదిగ,జిల్లపల్లి కిరణ్ మాదిగ,కాంపల్లి కుమార్ మాదిగ, అసంపల్లి రంష్ కుమార్ మాదిగ,పులిపాక శాందాస్ మాదిగ,కల్వాల తిరుపతి మాదిగ తదితరులు పాలుగోన్నారు.







## గ్రామ కమిటీ ఎన్నిక

**లక్ష్మణ చాంద,ఏప్రిల్03,సూర్య మేజర్ న్యూస్:**

లక్ష్మణ చాంద మండలంలోని చామనపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు పాకాల సతీష్, ఉపాధ్యక్షులు పోచమ్మల రాము ,సహాయ ఉపాధ్యక్షులు పల్లికొండ భీమేష్ ,కార్యదర్శి యానం గంగాధర్, పోచమ్మల శశి కుమార్ ఎన్నిక కాగా చింతల్ చాంద గ్రామ అధ్యక్షులుగా బంధాల మీద మోహన్ ,ఉపాధ్యక్షులు సాయన్న ,ప్రధాన కార్యదర్శి తాండ్ర రాజేశ్వర్ ,కోశాధికారి మోతె రాజు ,సంయుక్త కార్యదర్శి సలీం, బంటు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈటెల శ్రీనివాస్, నాగేష్ , సుదర్శన్, ఎన్టీ రాజేశ్వర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి .. జైనూర్ సీఐ అంజయ్య

**జైనూర్ ,ఏప్రిల్ 03 ,సూర్య మేజర్ న్యూస్**

లింగాపూర్ మండలంలోని గీతబండ, వంజరిగూడ ,మామిడిపల్లి గ్రామాలలో జైనూర్ సిఐ అంజయ్య మరియు సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బద్రిప్రసాద్, లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మరియు 40 మంది సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో సందర్శించి ప్రజలతో వారు మాట్లాడుతూ మన తెలంగాణలో మే 13న జరిగే లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని, ఎలాంటి అవాంఛనీయమైనా సంఘటలకు జరగకుండా ఉండాలి అని అన్నారు. ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి,డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు గురికావద్దు అని పేర్కొన్నారు. దేవాలయాలు, మజీద్ లు, చర్చి లు, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ కార్యాలయలో ఎలాంటి ఎన్నికల ప్రచారాలు నిర్వహించరాదు అని తెలిపినారు. అదేవిధంగా ఎదైన ఎన్నికల పిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1950 ఫోన్ చేసి కానీ,సి విజిల్ ఆప్ లో కానీ పిర్యాదులు చేయవచ్చు జైనూర్ సిఐ అంజయ్య తెలిపారు.అనంతరం లింగాపూర్ మండలంలోని పిక్లతండా గ్రామాన్ని సందర్శించి కేంద్ర బలగాలతో తో కలిసి వీధుల గుండా కవాతు నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది.





# మూడోసారి నరేంద్ర మోడీనే ప్రధానమంత్రి చెయ్యటమే లక్ష్యం ... జడ్పిటిసి అర్క పుష్పలత

**ఇంద్రవెల్లి,ఏప్రిల్ 03 ,సూర్య మేజర్ న్యూస్**

మూడవ సారి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రి చెయ్యటమే బిజెపి పార్టీ లక్ష్యం అని జడ్పిటిసి అర్క పుష్పలత అన్నారు. బుధవారం మండలంలోని బజార్ గల్లి, హనుమాన్ నగర్ పోలింగ్ బూత్ లో లబార్తి సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు అందించిందని కొనియాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలన్ని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, మండల పార్టీ అధ్యక్షుడు, ఆరెల్లి రాజలింగు, మండల ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీమ్రావు, మాజీ ఉపసర్పంచ్ రాధిక రాథోడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దిలీప్ మోరే, మారుతి దేవ్ పూజే, కార్తిక్, గణేష్ తదితరాలు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుడికి జీవిత కాలం జైలు శిక్ష 2,000 రూపాయల జరిమానా

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

భార్యని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. కోర్టు కాగజ్నగర్ సబ్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ బాబాజీ తెలిపిన వివరాల ప్రకారం 2023 సంవత్సరంలో పెంచికల్పేట్ మండలం , మురళి గూడ గ్రామానికి చెందిన కమెరా శ్రీనివాస్(వయసు 43) తన భార్య కమెర లక్ష్మి (వయసు 43) ని హత్య చేసిన నేరం పై కేసు నమోదు కాగా, పీ.పీ జగన్ మోహన్ రావు , కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, అప్పటి ఐ.ఒ లు ఎం విజయ్ ఎస్ఐ, కె నాగరాజు సిఐ విచారణ జరిపగా హత్య నేరం రుజువు కావడంతో నేరస్తుడు కమెరా శ్రీనివాస్ కు సెక్షన్ 302 ఐపిసి ప్రకారం, జీవిత కాలం జైలు శిక్ష 2,000 రూపాయల జరిమానా విధిస్తూ కమెర శ్రీనివాస్ కు చెందిన ఆస్తిని పిల్లల పేరు మీద జమ చేయవలసిందిగా సంబంధిత తాసిల్దార్ కు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. వ్యక్తి కాంపెన్సేషన్ స్కీం కింద జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా పిల్లలకు తగు న్యాయం జరిగేలా జడ్జి తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన ప్రస్తుత కాగజ్నగర్ రూరల్ సిఐ రాంబాబు, ప్రస్తుత పెంచికల్పేట్ ఎస్ఐ కొమురయ్య కోర్ట్ సిబ్బంది ని జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ అభినందించారు.

## వేసవిలో త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**





వేసవిలో త్రాగునీరు అందించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల దస్నాపూర్ గ్రామం లోని 1,50,000 లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ ను అదనపు కలెక్టర్ దీపక్వారి తో కలిసి సందర్శించారు.ఓ.ఎస్.హెచ్. ఆర్ ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలియజేశారు . లేదంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు.అలాగే పరిసర ప్రాంతాలను నిత్యం క్లోరినేషన్ చేయాలని అన్నారు నీటి సరఫరాకు అంతరాయం లేకుండా త్రాగునీరు అందించాలని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమున్న చోట మరమ్మత్తులు మరమ్మతులు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ ప్రజలతో ముచ్చటించారు గ్రామ సమస్యలపై ఆరా తీశారు త్రాగునీటి సమస్య ఏమాత్రం ఉన్న అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు .వేసవి తీవ్రత తగు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్ భుజంగరావు గ్రామీణ నీటి సరఫరా వి భాగం గ్రిడ్ ఏఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ క్రైమ్ సైబర్ క్రైమ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్‌గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు సిమ్ కార్డులను





అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 17 మందిని నియమించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ,ఎన్సిఆర్పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు. బాధితులు





ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలియజేసారు.కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు,జిల్లా సైబర్ క్రైమ్స్ డి ఎస్ పి రమేష్, ఎస్ బి సి ఐ రాణా ప్రతాప్ ,సైబర్ సెల్ సభ్యుడు శ్రీనివాస్ సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### - పేదల సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుత

### - అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



**జైనూర్ ఏప్రిల్03 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని. పేదల పక్షాన పార్లమెంటులో తమ గొంతును వినిపిస్తామని, అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెస్రం దేవరావు ఇంట్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,గేడం పరశురాం అధ్యక్షతన నిర్వహించిన, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ తనను గుర్తించి ఎంపి టికెట్ ఇచ్చిందని, ఈ ప్రాంత వాసులంతా కలిసికట్టుగా ఉండి తనను ఎంపీగా గెలిపించాలని కోరారు,నాకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి మొట్ట మొదటి సరిగా ఆదివాసీ మహిళ ను అభ్యర్థి గా అవకాశం ఇచ్చింది నన్ను ఆశీర్వదించి భారీ ఓట్లతో గెలిపించాలని కోరారు మన ప్రాంతంలో విద్య ,వైద్య ,ఉపాధి, అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలంటే నాకు బారి మెజారిటీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే అభివృద్ధి ని పరుగులు చూపిస్తాను అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలకు ప్రజలకు వివరించాలన్నాది. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు, ప్రజలు తమకు ఎంపీగా గెలిపించి అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలన్నారు. ప్రతి పేదవాడికి అడ్డంగా నిలుస్తానన్నారు, ఈ ప్రాంత ఆడబిడ్డగా తనను ప్రజలు అదరించి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలన్నారు. సీనియర్ జూనియర్ తేడా లేదు కలిసికట్టుగా పనిచేసే తనన్ను గెలిపించాలని అన్నారు. సీనియర్ కార్యకర్త జూనియర్ కార్యకర్త అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి అదిలాబాద్ ఎంపీగా తనను భారీ మెజిరెడ్డితో గెలిపించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం కొమురం భీమ విగ్రహానీ డోలు, వాయుధులతో పూలమాలు వేసుకున్నారు. బీఆర్ఎస్, బిజెపి నాయకులు ఎంపీ అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు కార్యక్రమంలో కుంరం భీమ్ ఎస్ టి సెల్ చేర్మెన్ సీనియర్ నాయకుడు విశ్వనాథ్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు వాగమరే భారత్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సేవ సీనియర్ నాయకుడు విలాస్ ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు సోయం మారుతీ,మెస్రం మెస్రం దేవరావు, కొట్నాక్ గణపతి, ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు కొట్నాక్ లింబరావు,కనక పండు, వానోలే దవుజీ, సిడం వామన్,తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి,03 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లాల్ టెక్డి గ్రామవాసి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రాథోడ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. గణేష్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తులసిరాం,మాజీ మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావ్,నాయకులు సోన్ కాంబ్లే జితేందర్,తదితరులు ఉన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి రాండమైజేషన్..జిల్లా ఎన్నికల అధికారి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, ఎన్నికల పర్యవేక్షకులు మధుకర్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ నిర్వహణ కొరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ చేయడం జరిగిందని, రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు వారి తరపున ఏజెంట్లను నియమించి బూత్ స్థాయి అధికారులకు సహకరించేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో 356 పోలింగ్ కేంద్రాలు, సిర్పూర్ నియోజకవర్గ పరిధిలో 320 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్రమంలో కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు 110 శాతం, వి. వి. ప్యాట్లు 126 శాతం కేటాయించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 25 శాతం అదనంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, 2వ విడతలో సప్లమెంటరీ చేయడం జరుగుతుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గానికి 352 బ్యాలెట్ యూనిట్లు, 352 కంట్రోల్ యూనిట్లు, 403 వి వి ప్యాట్లు, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 391 బ్యాలెట్ యూనిట్లు, 391 కంట్రోల్ యూనిట్లు, 448 వి ప్యాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల పరిధిలో కేటాయించిన సంఖ్య కన్నా అదనంగా ఓటర్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల సమన్వయంతో ఓటర్ల సౌకర్యార్థం అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో, ఆసిఫాబాద్ లోని పి. టి. జి. ఎస్. బాలుర పాఠశాలలో ఈ. వి. ఎం. సెగ్రియేషన్ ఉంటుందని తెలిపారు. ఈ నెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుండి మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం -12 ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, ప్రత్యక్షంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అనుకునే వారికి ఒకరోజు ప్రత్యేక సెలవు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వివరాలు సేకరించడం జరిగిందని, ఈ వివరాలు సంబంధిత సాఫ్ట్ వేర్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల పరిధిలో మొదటి ఆప్షన్ ఎంపిక చేసుకున్న వారికి మే 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు, 2వ ఆప్షన్ ఎంపిక చేసుకున్న వారికి మే 4వ తేదీన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఇతర ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ప్రకారంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వినియోగించే ప్రతి అంశానికి సంబంధించి ధరను నిర్ణయించి రేట్ చార్ట్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఓటు అర్హత గల ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకునేలా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితా, నామినేషన్లు ఇతరత్రా ఏమైనా ఫిర్యాదులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజస్వ మండల అధికారి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 5కె రన్, గ్రామాలలో టామ్ టామ్, ఇతర ప్రసార సాధనాల ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు విస్తృతస్థాయిలో పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అందించాలి

### - డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో డిఆర్ఓ లోకేశ్వర్ కు వినతి పత్రం అందజేత



**ఆసిఫాబాదు,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 2023 24 సంవత్సరంలో పెళ్లిళ్లు చేసుకున్న వారు ప్రభుత్వ పథకమైన కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకున్నారు దరఖాస్తు చేసుకున్న నేటికి కళ్యాణ లక్ష్మి డబ్బులు రాలేదు దీని వలన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా డిఆర్ఓ లోకేశ్వర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పెళ్లిళ్లు చేసుకుని లబ్ధిదారులు కల్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్నారు, నేటికీ కల్యాణ లక్ష్మి చెక్కులు రాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇస్తున్న పథకం కళ్యాణ్ లక్ష్మి వస్తదని పేరుతో బయట వడ్డీలకు తీసుకొని పెళ్లిళ్లు చేశారు నేటికి అవి రాకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు ఎమ్మార్వో ఆర్డీవో ఎమ్మెల్యే ట్రెజరీ వద్ద కళ్యాణ లక్ష్మి ఆన్లైన్ పూర్తి అయిన ప్రభుత్వం బ్యాంకులలో డిపాజిట్ అయినా అది ఇప్పటివరకు చెక్కు రూపంలో లబ్ధిదారులకు అందలేదు పెండింగ్ లో ఉన్నటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయాలన్నారు.

## ప్రతి ప్రమాదానికి మైనింగ్ స్టాఫ్ను బలి చేయడం సరికాదు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో జరిగే ప్రతి ప్రమాదానికి మైనింగ్ స్టాఫ్ను బలి చేయడం యాజమాన్యానికి ఆనవాయితీగా మారిందని ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఎస్ ఆర్ పి 1 లో రోప్ హామర్మెన్కు జరిగిన సీరియస్ ప్రమాదంలో ఓవర్మెన్ను బలి చేసి సస్పెండ్ చేసినారని, ప్రమాదానికి సంబంధించిన పూర్వాపరాలను గాని అక్కడున్న పరిస్థితుల మీద గాని ఎలాంటి ఎంక్వైరీ చేయకుండా, డొమస్టిక్ ఎంక్వైరీ గాని మౌఖికంగా అడగకుండానే ఏకంగా ఓవర్మెన్ను సస్పెండు చేసి మైనింగ్ స్టాఫ్ను భయభ్రాంతులకు గురి చేసి శిక్షించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యులైన అధికారులను పరిగణలోకి తీసుకోకుండా కేవలం ఏక పక్షంగా మైనింగ్ స్టాఫ్ను బలి చేసి, మైనింగ్ ఇన్స్పెక్టర్కు తప్పుడు సమాచారము ఇచ్చి అధికారులను వదిలేసి కేవలం మైనింగ్ స్టాఫ్కి ఇంక్రిమెంట్లు తీసివేయుట, అవమాన పరుచుట, మైనింగ్ కుటుంబాలు కూడా భయాందోళనకు గురి అయ్యేటట్లు చేసి సింగరేణిలో మైనింగ్ స్టాఫ్ను బలి పశువులుగా చేస్తూ నిర్బంధముల మధ్య విధులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు అత్యధిక జీతాలు పొందుకుంటూ మైనింగ్ వారికి నైపుణ్యత పెంచకుండా, రక్షణ పద్ధతులు పాటించి విధులు నిర్వహించే విధంగా తీర్చిదిద్దకుండా, ఉత్పత్తి ఉత్పాదకత విలువలు నేర్పకుండా యాజమాన్యం మైనింగ్ స్టాఫ్ని రోబోలుగా చిత్రించి వాడుకుంటున్నారని సింగరేణి ఐ ఎన్ టి యు సి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి పి తిరుపతి రాజు ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే పద్ధతులు ఇకముందు కొనసాగితే సింగరేణిలో ఉత్పత్తి స్థంబింప చేయుటకు వెనుకాడబోమని, మైనింగ్ స్టాఫ్ ఎన్ సి డబ్ల్యూ &1 ఉద్యోగులేనని మరిచి పోకూడదని అనవసరంగా మైనింగ్ స్టాఫ్ను చులకనగా చూసి శిక్షలకు గురిచేసుకుంటూ వేదిస్తే చట్టాలను చేతితో పట్టుకొని యాజమాన్యానికి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. సింగరేణిలో ఉన్న మైనింగ్ స్టాఫ్కు ఎల్లవేళలా ఐ ఎన్ టి యు సి అండగా ఉండి అవసరమనుకుంటే ప్రభుత్వంతో ఒత్తిడి తెచ్చి అయినా యాజమాన్యానికి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని అన్నారు.

## మారుమూల గ్రామాల్లో పోలీసుల కవాతు

**ఇంద్రవెల్లి,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలని కోరుతూ మండలంలోని వాడగవ్ గ్రామంలో ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు బుధవారం కవాతు నిర్వహించారు. ఓటర్లు ఏ లాంటి అభద్రతా భావానికి గురి కావొద్దని సూచించారు. సిఆర్పిఎఫ్ బలగాలు స్థానిక మండల పోలీసులతో కలసి కవాతు నిర్వహించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



# ఏనుగు దాడిలో రైతు మృతి

**- చింతలమానేపల్లి మండలం బూరెపల్లి గ్రామంలో బీభత్సం సృష్టించిన ఏనుగు**

**- ఏనుగు దాడిలో రైతు మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు**

**- సంఘటన స్థలం వద్ద అటవీ, పోలీస్ అధికారుల విచారణ**





**చింతలమానెపల్లి,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి మండలం బూరెపల్లి గ్రామ శివారులోని పంట పొలంలో అల్లూరి శంకర్ (56)అనే రైతుపై ఏనుగు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బూరెపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న అటవీ ప్రాంతం నుండి పంట పొలంలోకి చేరుకున్న ఏనుగు మిరప తోటలో తన భార్య సుగుణబాయి తో కలిసి మిర్చి ఏరుతున్న రైతు శంకర్ పై ఒక్కసారి దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా మృతి చెందిన శంకర్‌కు సుగుణా బాయి, విమలాబాయి అనే ఇద్దరు భార్యలు కాగా వారికి చెరో ఇద్దరు ఆడపిల్లలు మొత్తం నలుగురు ఆడ పిల్లలు ఉన్నారు.

### గ్రామంలో విషాద ఛాయలు

ఏనుగు దాడిలో అల్లూరి శంకర్ మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పంట పొలంలో మిర్చి పంటను ఏరెందుకు వెళ్లిన రైతు శంకర్ విగతజీవిగా రావడంతో గ్రామంలో విషాదఛయాలు అలుముకున్నాయి. కుటుంబీకులు, బంధువులు రోధించిన తీరు గ్రామస్థులను కంట తడి పెట్టించింది.

### సంఘటన స్థలానికి చేరుకున్న అటవీ, పోలీస్ అధికారులు

అల్లూరి శంకర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న అటవీ శాఖ పోలీస్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఘటన జరిగిన తీరుపై అక్కడున్న స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ సాదిక్ పాషా పేర్కొన్నారు. అదేవిధంగా అటవీ శాఖ అధికారులు సైతం ఏనుగు ఏ మార్గం నుండి వచ్చింది. అన్న కోణంలో విచారణ చేపట్టారు.

## తోషంలో పోలీసుల కవాతు



**గుడిహత్నూర్ : ఏప్రిల్ 3 సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు కేంద్ర బలగాలు బుధవారం మండలంలోని తోషంలో సాయంత్రం కవాతు నిర్వహించారు గుడిహత్నూర్ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఇచ్చోడ సీఐ భూమేష్,మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు చట్టవిరుద్ధమైన కార్యక్రమాల సమాచారం అందించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ కమాండర్ సాహూ పోలీస్ సిబ్బంది రవీందర్ రెడ్డి, పరుశురాం,భూమన్న, సిఆర్పిఎఫ్ జవానులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షా ఫీజు గడువును పొడిగించాలి

## ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ డిమాండ్

**ఆదిలాబాదు రూరల్,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

డిగ్రీ కళాశాల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షా ఫీజు గడువును పొడిగించాలని, పెంచిన డిగ్రీ విద్యార్థుల పరీక్ష ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా సమితి నాయకులతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో గల డిగ్రీ కళాశాలలకు సంబంధించిన సెమిస్టర్ ఫీజుల చెల్లింపు గడువును పొడిగించాలన్నారు. ఇప్పటికే విద్యార్థులు అన్ని విధాలుగా ఆర్థికంగా నష్టపోయారని, ఇప్పుడు పరీక్ష ఫీజులను సైతం పెంపుదల చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే సెమిస్టర్ ఫీజులను అధికంగా యూనివర్సిటీ పెంచిందని, ఒక్కో పేపర్ కు 200రూపాయలు అధికంగా పెంచారని, వన్ టైం పరీక్షకు ఒక్కో విద్యార్థి నుండి 10వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరిగే సెమిస్టర్ కు ఫీజులను పెంచడం ద్వారా విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని వాపోయారు. తక్షణమే యూనివర్సిటీ అధికార యంత్రాంగం స్పందించి ఫీజుల గడువును పెంచాలని, పెంచిన పరీక్ష ఫీజులను తగ్గించాలని, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫీజులు చెల్లించేలా అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నాయకులు మెస్రం హరీష్, కుంర భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనింగ్ నందు క్రమశిక్షణ తప్పనిసరి - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**- జిల్లా శిక్షణ కేంద్రం నందు 255 మంది కానిస్టేబుల్‌లకు శిక్షణ - శిక్షణలో ఆరు జిల్లాల స్టయిఫండరి కానిస్టేబుళ్లు - సమాజంలో పోలీస్ కు ఉన్నత స్థానం కలదు దాన్ని ఎల్లవేళలా కాపాడాలి - శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారవ్వాలి - పోలీస్ వ్యవస్థ సమాజంలో బాధ్యతాయుత వ్యవస్థ**



**ఆదిలాబాదు రూరల్,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక పోలీస్ శిక్షణ కేంద్రం నందు శిక్షణ తీసుకుంటున్న ఆరు జిల్లాల నుండి గత నెల ఆదిలాబాద్ జిల్లా శిక్షణ కేంద్రానికి విచ్చేసిన 255 మంది శిక్షణ కానిస్టేబుళ్ల పరిచయ కార్యక్రమంలో మంగళవారం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ స్వీకరిస్తున్న స్టైఫండరి కానిస్టేబుల్ లను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని శిక్షణ కేంద్రాల్లో ఒకే రకమైన శిక్షణ అందిస్తుందని తెలంగాణ ప్రభుత్వం ద్వారా అత్యంత ఉన్నతమైన సౌకర్యాలను కల్పిస్తూ శిక్షణను



అందించడం జరుగుతుందని తెలిపారు. 9 నెలల పాటు జరిగే ఈ శిక్షణలో ఇండోర్ ఔట్డోర్ విభాగాలను శిక్షణను అందిస్తారని. శిక్షణలో భాగంగా ఫిజికల్ ట్రైనింగ్, స్వాడ్ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, లాటి డ్రిల్, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, ఫైరింగ్ ప్రాక్టీస్, యోగ, అదేవిధంగా సి ఆర్ పి సి, ఐ పి సి, ఇన్వెస్టిగేషన్, నేరస్తులు ఉపయోగిస్తున్న నూతన పద్ధతులను నేర్పించడం జరుగుతుందని తెలియజేశారు. సమాజంలో పోలీసులకు ఉన్నత స్థానం కలిగి ఉందని దాన్ని ఎల్లవేళలా కాపాడుతూ ఉండాలని, ఉద్యోగం నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని సూచించారు. ప్రస్తుతం శిక్షణ తీసుకుంటున్న కానిస్టేబుల్ లకు 13,500/- రూపాయలు స్టయిఫండ్ ను అందిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసు ఉద్యోగం అనేది ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగమని తెలియజేశారు. అదేవిధంగా శిక్షణ సమయంలో ఏకాగ్రతతో ఉంటూ ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం సమాజంలో నేరాలను తగ్గుముఖం చేయడమే ప్రధాన కర్తవ్యం గా విధుల నిర్వర్తించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు, ఆర్థిక నేరగాళ్లు, సంఘవిద్రోహశక్తులు, వివిధ రకాలైన నేరగాలతో ఉద్యోగం నిర్వహించవలసి వస్తుందని దీనికి దీటుగా శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారవ్వాలని సూచించారు. ఉద్యోగంలో ప్రతి ఒక్క సిబ్బంది నిత్య విద్యార్థిగా ఉంటూ నూతన నేరాలను కనుగొంటూ,వాటిని చేదించే దిశగా శిక్షణను అందించనున్నట్లు తెలియజేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా తన శిక్షణ సమయంలో తెలుసుకున్న విషయాలను శిక్షణ కానిస్టేబుల్‌కు తెలియజేశారు. ఎటువంటి అత్యవసర సమయంలోనైనా పోలీసులు ముందుండి సమాజానికి దారి చూపించే విధంగా వ్యవహరించాలని సూచించారు. తదుపరి శిక్షణ కేంద్రంలో తిరిగి కానిస్టేబుల్ లకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సి సమైజాన్ రావు, డిఎస్పి బి ప్రకాష్, సీఐ ఎన్ ఎస్ ప్రసాద్,ఆర్ఐ డి కార్తీక్, ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనిగల కొనుగోలు ప్రారంభం

**నేరడిగొండ ఏప్రిల్ 3,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని పిఎసిఎస్ సంఘ కార్యాలయంలో బుధవారం రోజున మార్క్ ఫెడ్ డి ఎం ప్రవీణ్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ పూజ చేసి శనగల కొనుగోలును ప్రారంభించారు అనంతరం మార్క్ ఫెడ్ డి ఎం ప్రవీణ్ రెడ్డి అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ లను సాల్వతో సన్మానించారు ప్రభుత్వ మద్దతు ధర 5440 ఉందని రైతులు నాణ్యమైన సరుకు తేవాలని తేమ శాతం 14 శాతం లోపల ఉండలని శనగలు అమ్మడానికి వచ్చినపుడు పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ ఖాత జిరాక్స్ సమర్పించాలని ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి నాగభూషణం కార్యాలయ సిబ్బంది ఉన్నారు

## రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ



**లక్షెట్టిపేట,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

బీజేపీని ఓడించాలని, ఒకవేళ బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి రాజరిక వ్యవస్థ తీసుకొస్తారని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గజెల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు గరిసే రవీందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్, నియోజకవర్గ అధ్యక్షుడు గరిసే రామస్వామి, జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్ హాజరై మాట్లాడుతూ.. రానున్న దేశవ్యాప్త ఎన్నికలలో బీజేపీ పార్టీ 400 ఎంపీ సీట్లు గెలుచుకున్నట్లయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బెదిరింపులకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీకి కాకుండా ఇతర పార్టీలకు ఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ విషయం తెలియ చెప్పడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ రెండో తారీకు అలంపూర్ నుండి ప్రారంభించి ఏప్రిల్ 8వ తారీకున హైదరాబాదులో బహిరంగ సభ ద్వారా ముగుస్తుందన్నారు. ఈ యాత్ర ఏప్రిల్ 5వ తేదీన మంచిర్యాల జిల్లాకు చేరుకుంటుందని, దళిత, గిరిజనులు, మైనారిటీలు, బహుజన ప్రజలు, మేధావులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు లక్షెట్టిపేట మండల అధ్యక్షుడు గరిసే రవీందర్, జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షుడు అలుగునూరి నరేష్, గౌరవ అధ్యక్షుడు సురమల్ల లింగయ్య, జిల్లా కార్యదర్శి వేముల ప్రేమ్ సాగర్, లక్ష్మి పూర్ గ్రామ అధ్యక్షుడు సురమల్ల యేసు రత్నం, ప్రధాన కార్యదర్శి సురమల్ల ప్రకాష్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గరిసే రామస్వామి, హాజీపూర్ మండల అధ్యక్షులు దామెర రాజయ్య, సీనియర్ నాయకులు మేడ రాజలింగు, మామిడి సందీప్, మంచాల కుమార్, గుత్తికొండ శ్రీధర్,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సోన్, ఏప్రిల్ 3 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సేవా సహకార సంఘం రిజిస్ట్రార్ సాయినాథ్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2203/- రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183/- రూపాయలు ఉంటుందని అన్నారు. రైతులు ఇట్టి వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎస్ సిబ్బంది శ్రీనివాస్, అశోక్, సాయి కృష్ణ, న్యూ వె ల్మల్ వీడీసీ సభ్యులు రెమ్మయా సాగర్, కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో భారీగా బిఆర్ఎస్ బిజెపి నాయకుల చేరిక

**సోన్, ఏప్రిల్ 3 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన బీ జె పీ,బీ అర్ ఎస్ నాయకులు భారీగా బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ ప్రెసిడెంట్ శ్రీహరీ రావు సమక్షంలో గంజాల్ మాజీ ఉప సర్పంచ్ గంట దరుంబాయ్ ముత్తన్న, సొన్ మండల కో ఆప్షన్ మెంబర్ ఫక్రొద్దిన్ ,వార్డ్ మెంబర్ సభ్యులు వెంకటరమణ, గ్రామ నాయకులు చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మలు చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన గంజాల్ నాయకులకు డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొన్ మండల్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సింహరెడ్డి , శ్రీనివాస్ గౌడ్, రాజురెడ్డి , లింగన్న,గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మామిడి తోటకు వేలంపాట

### - 1 లక్ష 2,500 లకు దక్కించుకున్న కనుకయ్య అనే రైతు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉన్న 25 ఎకరాల మామిడి తోట కాత(పంట) కు బుధవారం కన్నాలలోని ఉధ్యాన శాఖకు చెందిన మామిడి తోటలో వేలం పాట నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన అధికారి వి ఉదయ్ కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సిహెచ్ దుర్గాప్రసాద్ , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి గంగారం , డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పురుషోత్తం రావు లు హాజరయ్యారు. ఉద్యానవన శాఖ బెల్లంపల్లి అధికారి సీ హెచ్ సుప్రజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేలం పాటలో ఎం. కనకయ్య అనే వ్యక్తి రూ.ఒక లక్ష రెండు వేల ఐదు వందల (1.02500 )కు తోట మామిడి కాత (పంట)ను దక్కించుకున్నాడు. ఈ ఏడాది ఒకే పంటకు వేలం వర్తిసుందన్నారు. వాతావరణ మార్పుల వలన తక్కువగా పూత వచ్చి మామిడి పంట ఆశాజనకంగా లేనందున వేలం పాట ద్వారా ఆధాయం తక్కువగా వచ్చిందని అధికారులు పేర్కొన్నారు.

## 14.న. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**లక్షెట్టిపేట,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 14న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ తొగరు రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. అంబేద్కర్, జ్యోతిబా పూలే తదితర నాయకుల జయంతులు, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, గుత్తికొండ శ్రీధర్, చుంచు రమేష్, పెండెం సత్తయ్య, లింగంపల్లి సుధాకర్, పెండెం రాజశేఖర్, మామిడి సందీప్, సామనపల్లి దుర్గాంజనేయ, చాతరాజు రాజేష్, బోలిశెట్టి సందీప్, జక్కుల రాజలింగు, కూశనపల్లి భానుకుమార్, మంచాల కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించిన మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

**ఖానాపూర్ రూరల్ ,ఏప్రిల్ 3,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారని త్రాగునీటి కొరత లేకుండా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బోజ్జు పటేల్ సహాయ సహకారాలతో శాశ్వత పరిష్కారంగ ఇక్బాల్ పూర్ నుండి వచ్చే మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ లకు రోజు త్రాగునీరు వచ్చేలా పైప్ లైన్ వేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయకులు కిషోర్ నాయక్ , జన్నరపు శంకర్ ,పరిమి సురేష్ , షబ్బీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**కాగజ్ నగర్, ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ మార్కెట్, అంబేద్కర్ చౌరస్తాలో స్పర్శ ఫౌండేషన్ (సిర్పూర్ పేపర్ మిల్లు) ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు పై కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారుల కు ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిల్లు వైస్ ప్రసిడెంట్ మిశ్రా, జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన చిన్న చిన్న వ్యాపారులకు ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశ్యంతో పేపర్ మిల్లు యాజమాన్యం చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లు జిఎం సివిల్ గిరీష్ రాయి సీనియర్ మ్యానేజర్ రమేష్ రావు ప్రతినిధి తుమ్మ రమేష్, స్పర్శ ఫౌండేషన్ మ్యానేజర్ రీణా బివాల్ ,అశోక్ ,సుందరం, సుశీల ,వ్యాపారులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలాంబ్రాలు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**
శ్రీరామ నవమిని పురస్కరించుకొని భద్రాద్రి లో జరిగే శ్రీ సీతా రాముల వారి కల్యాణ తలాంబ్రాలను అక్కడికి వెళ్లలేని భక్తుల కు అందచేయాలని టి. ఎస్.ఆర్టీసీ మరియు దేవాదాయ శాఖ సహకారము తో రాములోరి తలబ్రాలను 04.04.2024 నుండి ప్రారంభించ బోతుంది.భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి వెళ్లలేని భక్తుల సౌకరార్థం మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని కార్గో పార్సిల్ ( లాజిస్టిక్ )కేంద్రాలలో ఒక పాకెట్ కు 151/-రూ!! చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలి.ఈ సారి ఆన్ లైన్ మరియు మ్యానివల్ గా బుక్ చేసుకునే సౌకర్యం కూడా కనిపించడం జరిగింది.శ్రీ సీతారాముల కళ్యానోత్సవం అనంతరం ఈ తలాంబ్రాలను బుక్ చేసుకున్న భక్తులకు ఇంటి వద్దకే చేరవేస్తారు.ఈ తలాంబ్రాలకు ఎంతో విషిష్టత ఉంది.నియమ నిష్టలతో వడ్లను గోటితో వొలిచి తీసిన కోటి బియ్యంగింజలను తలాంబ్రాలను ఎన్నో ఏళ్లుగా కళ్యాణంలో ఉపయోగిస్తారు.తమ సంస్థ మీద ఉన్న విశ్వసంతో గత రెండు సం!!రాలుగా మంచి స్పందన రావడం తో ఈ సం!!రం కూడా భద్రాచలం వెళ్ళ లేని భక్తులకొరకు కొనసాగించడం జరిగింది.ఈ తలాంబ్రాలను తేదీ 04.04.2024 నుండి 18.04.2024 వరకు బుక్ చేసుకునే సౌకర్యం కలిపించడం జరిగింది.కావున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భక్తులు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్ కలిపించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగ పరచుకోవాలని రీజినల్ మేనేజర్ శ్రీ పి.సాలొమాన్ తెలిపారు.ఫోన్ ద్వారా కూడా వివరాలు తెలుసుకొని బుక్ చేసుకోవాలన్నారు.ఆదిలాబాద్,ఉట్నూర్ డిపో:9154298531ఆసిఫాబాద్ డిపో:9154298534 మంచిర్యాల డిపో:9154298541 నిర్మల్ డిపో:9154298542 భైంసా డిపో:9666128528 రీజినల్ కార్యాలయము:9154298552,9154298553లో సంప్రదించాలని ఆయన కోరారు.తలాంబ్రాల పోస్టర్ విడుదల చేసిన వారిలో డిప్యూటీ ఆర్.ఎం.( ఎమ్ )ప్రవీణ్ కుమార్ పి.వో.శ్రీమతి ఆర్.జి.జిబ్ల,కార్గో రీజినల్ ఎగ్జిక్యూటివ్ లు ప్రశాంత్ రెడ్డి,సాయన్న పాల్గొన్నారు.



# జిల్లాలో వడదెబ్బ నియంత్రణపై పూర్తి స్థాయి చర్యలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

( మొదటి పేజీ తరువాయి )
చేసుకోవాలని, గర్భిణులు,వయోవృద్ధులు, చిన్నపిల్లలు ఎండలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధిక మాంసకృత్తులు కలిగిన, నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదని తెలిపారు. వడదెబ్బను నియంత్రించడంలో ఓ. ఆర్.ఎస్. ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వడదెబ్బ బాధితులకు ఓ.ఆర్.ఎస్. వెంటనే అందించాలని, ఆశా కార్యకర్తల వద్ద ఉన్న ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లను వినియోగించుకోవాలని,ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో లేని పక్షంలో 1 లీటర్ నీటిలో 1 చెంచా ఉప్పు, 2 చెంచాల చక్కెర








కలిపిన ద్రావణాన్ని త్రాగించాలని, అందుబాటులో ఉన్నట్లయితే కొబ్బరిబొండాలు త్రాగించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కలిగిన బాధితులను నీడ ఉన్న చల్లని ప్రదేశానికి వెంటనే తరలించాలని, బాధితుడి చుట్టు గుంపులుగా ఉండకుండా గాలి ఆడేలా చూడాలని,తడిగుడ్డతో శరీరమంతా తుడవాలని, 108 అంబులెన్స్ ద్వారా బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.మాతా శిశు కేంద్రంలో వడదెబ్బ బాధితులకు వైద్య సేవలు అందించేందుకు 5 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని,ప్రతి ఆశా కార్యకర్త వద్ద ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య-ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీలకు నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్., మెడికల్ కిట్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం అధిక ఉష్ణోగ్రత వలన మానవ శరీరంలో వచ్చే వ్యాధుల నియంత్రణ సంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ప్రోగ్రాం అధికారి డా. విజయపూర్ణిమ, వైద్యాధికారులు డా. ఫయాజ్,ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రరెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, జిల్లాలోని సూపర్వైజర్లు,వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సుగుణక్క

**జైనూర్ ఏప్రిల్ 03 సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కె ద్రం లోని బిలాల్ మస్జిద్ లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్యంనాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భారత్ వాగ్ మరే పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేసి, ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో మిఠాయిలు, పండ్లు ఒకరికొకరు తినిపించుకున్నారు. రంజాన్ ఉపవాసాలలు చేయడం ఎంతో పుణ్యం అని ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు.ఈ కార్యక్రమంలో జైనూర్, మండల పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్, కాంగ్రెస్ పార్టీ ఎస్పీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యుబ్ ఖాన్ కాంగ్రెస్ యువ నాయకులు సుద్దాల శ్రీనివాస్, నాయకులు, పాల్గొన్నారు.సిర్పూర్ -యు, లింగాపూర్ పార్టీ శ్రేణులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com


## ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా భూముల్లో సీసీ రోడ్ల నిర్మాణం

**- గ్రామస్తుల వీడీసీ సభ్యుల ఆరోపణ**

**సోన్, ఏప్రిల్ 3 సూర్య మేజర్ న్యూస్:**





మండలంలోని సాకెర గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా సిసి రోడ్లను, డ్రైనేజీలను ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అక్రమంగా నిర్మించారని గ్రామస్తులు ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో పట్టా భూముల్లో తమ ఇంటి కొరకు సీసీ రోడ్డు నిర్మించుకున్నారని గ్రామస్తులు, వీడీసీ సభ్యులు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఎన్ఆర్ఇజిఎస్ ప్రభుత్వ నిధులను ప్రజలకు ఉపయోగపడకుండా తమ కొరకు ఉపయోగపడేటట్లు సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టినారని ఆరోపించారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి తీర్మానం ఇవ్వడం జరుగ లేదని పంచాయతీ సెక్రటరీ ప్రియాంక అన్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎంపీడీవో సురేష్ సాకర గ్రామానికి వెళ్లి సీసీ రోడ్డు పనులను బుధవారం పరిశీలించి, చర్యలు చేపడతామని అన్నారు.ఏ ఈ శ్రీధర్ ను వివరణ కోరగా సీసీ రోడ్డు పనులకు అన్ని అనుమతులు ఉన్నాయని అన్నారు. కానీ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎలాంటి తీర్మానం ఇవ్వలేదని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు సీసీ రోడ్డు పనుల నిర్మాణాన్ని నిలిపివేసి అక్రమంగా నిర్మించిన, ప్రభుత్వ నిధులను, దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వీడీసీ సభ్యులు అన్నారు.

## భద్రత నిర్వహణపై అవగాహన సదస్సు




**మందమర్రి టౌన్, ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్.**

భద్రత, రక్షణ, ఆరోగ్యం నిర్వహణ వ్యవస్థ (ఎస్హెచ్ఎంఎస్)పై అధికారులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సింగరేణి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేట్ సేఫ్టీ జీఎం కె గురువయ్య హాజరై మాట్లాడుతూ భద్రత రక్షణ, ఆరోగ్యం పై అన్ని గనులకు వెళ్లి, ఉద్యోగులకు వివరిస్తూ, వారికి అవగాహన కల్పిస్తూ, చెక్ లిస్ట్ ప్రకారం అడిట్ చేయవలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సేఫ్టీ జీఎం కే గురువయ్య, ఏరియా జీఎం ఏ మనోహర్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి, బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవిప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ ఏజీఎం కే రఘు కుమార్ లు అంశాలపై చర్చించి, అధికారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రక్షణ, ఆరోగ్యంపై ఎస్ అండ్ పిసి ఎస్ఓఎం విజయ్ కుమార్, సేఫ్టీ రేటింగ్ గురించి కార్పొరేట్ డిజిఎం శేషబాబు లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడు ఏరియాలకు సంబంధించిన ఎస్ఓటు జీఎంలు, ఫైనాన్స్ అధికారులు, రక్షణ అధికారులు, ఎన్విరాన్మెంట్ అధికారులు, ఈ అండ్ ఎం అధికారులు, పర్సనల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో చోటు లేదు

**- డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు**

**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**


బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో చోటు లేదని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. గంజల్ గ్రామ ఉపసర్పంచ్ ముత్తన్న ఆధ్వర్యం లో సోన్ మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్ నేతృత్వం లో పెద్ద ఎత్తున బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి శ్రీహరి రావు పార్టీ కండువాలు కప్పి హస్తం పార్టీలోకి స్వాగతించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి నేతలో 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**





రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలసి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని తెలిపారు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు.నిర్మల్ నియోజకవర్గం పరిధిలో 382 కంట్రోల్ యూనిట్లు, 382 బ్యాలెట్ యూనిట్లు, 413 వివి ప్యాట్ లు కేటాయించగా, ఖానాపూర్ నియోజకవర్గానికి 385 కంట్రోల్ యూనిట్ లు, 385 బ్యాలెట్ యూనిట్లు, 415 వివి ప్యాట్ లను, అలాగే ముధోల్ నియోజకవర్గంలో కంట్రోల్ యూనిట్లు 388, బ్యాలెట్ యూనిట్లు 388, 419 వివి ప్యాట్ లను ఆన్ లైన్ విధానం ద్వారా ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి దశ ర్యాండమైజేషన్ కు సంబంధించిన రిపోర్టు కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు, ప్రతినిధులు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరి పాటించాలని అన్నారు. ప్రచారానికి, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందాలని తెలిపారు. నిబంధనలను పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పట్టణ నూతన కమిటీ నియామకం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 03, సూర్య మేజర్ న్యూస్.**


భారతీయ జనతా పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ నూతన కమిటీ నియామకం చేపట్టారు, జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ వివిధ మోర్చాల కమిటీ నియమించడం జరిగింది,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కట్ట ఈశ్వర చారి, మాసు సత్యనారాయణ,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా వైద్య శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, వీరమల్ల రాజయ్య,బిజెపి పట్టణ కార్యదర్శులుగా జీడి ప్రభాకర్,పాకాల ప్రభాకర్ నియమించడం జరిగింది,అదేవిధంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులుగా కున్సోత్ సంతోష్ రామ్, బిజెపి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా బంగారి ప్రసాద్, బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా పాకాల శ్రీలత, బిజెపి కిషన్ మోర్చా పట్టణ అధ్యక్షులుగా గజ్జల వెంకన్న నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు ఆర్మూల పోషం. సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. ఠాగూర్ దస్సింగ్. దండు రాజేందర్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు వేముల సరస్వతి. తదితరులు పాల్గొన్నారు,బిజెపి పట్టణ కమిటీ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు మాట్లాడుతూ ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీకి కోసం శయ శక్తుల కష్టపడతామని వారు చెప్పడం జరిగింది.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఏప్రిల్03, సూర్య మేజర్ న్యూస్ :**



లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 003-బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ శాసనసభ నియోజకవర్గాలకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించడం జరిగిందని, ఈ.వి.ఎం. గోదాము నుండి ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను శాసనసభ నియోజకవర్గాలకు తరలింపు, ఆయా నియోజకవర్గాలలోని స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరచడం, స్ట్రాంగ్ రూమ్ల వద్ద 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల, మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 004 - మంచిర్యాల నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా నియోజకవర్గాలకు గాను 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, 125 కంట్రోల్ యూనిట్లు, 139 శాతం వి.వి. ప్యాట్ల చొప్పున కేటాయించడం జరిగిందని, పోలింగ్ రోజును ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి ప్యాట్లు పంపిణీ, తిరిగి భద్రపరిచే సమయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచార సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న తరువాత నిర్ణీత సమయంలోగా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ప్రచారంలో భాగంగా వినియోగించే ప్రతి అంశానికి సంబంధించి ధరల పట్టిక ప్రకారం లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, అకౌంటింగ్లతో పాటు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందని, చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాహన తనిఖీల సమయంలో ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరించడం జరుగుతుందని, సరైన ఆధారాలు లేకుండా నగదు, మద్యం, కానుకలు ఇతరత్రా తరలించినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని, సంబంధిత వ్యక్తులు సరైన ఆధారాలతో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్ సెల్లో సంప్రదించినట్లయితే నిబంధనల మేరకు నగదు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కేటాయింపుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో 004- మంచిర్యాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజస్వ మండల అధికారి వి.రాములు, 002-చెన్నూర్ (ఎస్.సి.) ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ప్రత్యేక ఉపపాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి. చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి: ఆర్డీవో

**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని నిర్మల్ ఆర్డీఓ రత్న కళ్యాణి అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సూచనలు చేశారు. కార్యక్రమంలో తాహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ బాధితులకు మెరుగైన పోలీసు సేవలు అందించాలి..ఎస్పీజానకి షర్మిల



**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**

సైబర్ బాధితులకు మెరుగైన పోలీస్ సేవలను అందించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో వారీగా సైబర్ వారియర్స్కు మొబైల్స్, సిమ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930 ఫోన్ చేసి తమ ఫిర్యాదులను అందించాలన్నారు. కార్యక్రమంలో సైబర్ సెల్ ఇన్చార్జ్ డీఎస్పీ శివభాస్కర్, తదితరులున్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం: రావుల రామనాథ్



**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రామనాథ్ అన్నారు. బుధవారం సోన్ మండలం పాక్పట్లాలో బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదన్నారు. 100 రోజుల పాలన పూర్తయిన రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పై మండిపడ్డారు.

## నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న డీసీసీ అధ్యక్షుడు

**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్పేట కాలనీలో నూతన ఆలయ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ప్రతిష్టాపన ఉత్సవాలకు నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.



జిల్లా ప్రజలందరూ పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

ఇందులో వార్డ్ కౌన్సిలర్ కత్తి నరేందర్, కత్తి సురేష్, కొంతం గణేష్,ఆనంద్, నాందేడపు చిన్ను తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్న క్రమంలో ప్రభుత్వం విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నవీన్ డిమాండ్ చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న ఎండలను ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు.



## ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలి
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్**



ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు, పిఏసీఎస్, డిసిఎంఎస్, ఐకేపి సంఘాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని సూచించారు. జిల్లాలో రేపటినుండి 125 కేంద్రాలలో కొనుగోళ్లను ప్రారంభించాలని, తేమశాతం 17 లోపు ఉండాలని ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కేంద్రాలలో త్రాగునీరు, టెంట్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ప్రతిరైతు ఆధార్, బ్యాంకు, పట్టా పాస్ బుక్ తీసుకురావాలని అన్నారు. కేంద్రాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్డివో విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు శ్రీకళ, నందిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, మహిళాసంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి నియంత్రణపై పటిష్టమైన చర్యలు
## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి. సుబ్బారాయుడులతో కలిసి పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా కొరకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో గ్రామస్థాయి ప్రణాళిక రూపొందించి దశల వారిగా నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, నీటి సరఫరాలో సమస్యలు




ఉన్నట్లయితే మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని, మారుమూల ప్రాంతాలను సందర్శించి నీటి సరఫరాకు వీలు లేనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని అందించాలని తెలిపారు. ప్రతి గ్రామానికి వేసవి కార్యచరణ అమలు చేయాలని, బోర్వెల్లకు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు పైప్లైన్ల లీకేజీల సమస్యను పరిష్కరించాలని, అవసరం ఉన్న ప్రాంతాలలో బోర్వెల్లు అద్దె తీసుకోవాలని తెలిపారు. గ్రామాల పరిధిలో చేపట్టే త్రాగునీటి సరఫరా, క్లోరినేషన్, లీకేజీల పరిష్కారం, మరమ్మత్తులకు సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీటి సరఫరాతో పాటు నీడ సౌకర్యాలు ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గ్రామాలను విధిగా సందర్శిస్తూ సమస్యలపై అధికారులకు సమాచారం అందించి పరిష్కారం దిశగా కృషి చేయాలి తెలిపారు. వేసవికాలం అయినందున వడగాలులతో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారు పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు సరిపడా నీటిని త్రాగాలని, సూర్యరశ్మి నేరుగా పడకుండా గొడుగులు, టోపీలు, కళ్ళజోళ్ళు, సరైన వస్త్రాలు ధరించాలని, ఎండ తీవ్రత అధికంగా కలిగిన మధ్యాహ్నం 12 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల మధ్య నీడ ప్రదేశాలలో ఉండటం చేయాలని, ఎండలో పని చేయడం, ఆటలు ఆడటం, ఎండలో నిలిపి ఉంచిన వాహనాలలో ఉండటం, మద్యం, చల్లని పానీయాలు ఇతర హాని కలిగించే ద్రవ, ఘన పదార్థాలు తీసుకోవడం, చెప్పులు లేకుండా బయట నడవటం వంటివి చేయకూడదని ప్రజలందరికీ తెలిసేలా వివరించాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీలకు నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్., మెడికల్ కిట్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభంలోగా యూనిఫాంలు సిద్ధం చేయాలి...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,03ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి అదనపు ప్రోగ్రాం అధికారులు, సహాయ ప్రాజెక్టు అధికారులు, మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాంలను సిద్ధం చేయాలని తెలిపారు. యూనిఫాంలు కుట్టే దర్జీలను గుర్తించి విద్యార్థినీ, విద్యార్థుల కొలతలను సేకరించి సకాలంలో పంపిణీకి సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే యూనిఫాంలు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 59 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారని, ఒక్కొక్క విద్యార్థికి 2 యూనిఫాంల చొప్పున మొత్తం 1 లక్షా 18 వేల యూనిఫాంలు సిద్ధం చేయాలని తెలిపారు. 2 రోజుల్లో గ్రామీణ ప్రాంతాలు, 3 రోజుల్లో పట్టణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొలతల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని, కటింగ్ మిషన్ ఏర్పాటు చేసుకోవాలని, లేని పక్షంలో రుణ సదుపాయం వినియోగించుకొని కొనుగోలు చేయాలని, యూనిఫాంకు ఉపయోగించే బట్ట వచ్చిన 30 రోజుల లోగా యూనిఫాంలు తయారు చేయాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే పనులలో వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఎండ వేడిమి తక్కువగా ఉన్న సమయంలో పనులు చేసేలా కార్యచరణ రూపొందించుకోవాలని, పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, లేని పక్షంలో ఉప్పు, చక్కెర కలిపిన ద్రావణాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ నెల 5వ తేదీలోగా జిల్లాకు కేటాయించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగునీరు, నీడ, ఎలక్ట్రానిక్ కాంటా సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్ దత్తాత్రేయ ఆలయంలో ఘనంగా మహాపూజ

**కుబీర్,ఏప్రిల్ 04 ,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహంత్ రమణపూరి మహారాజ్ చేతుల మీదుగా మహాపూజ కార్యక్రమాన్ని 128 కలశములతో, కొబ్బరికాయలతో అంగరంగ వైభవంగా వివిధ రకాల పువ్వులతో దత్తాత్రేయ మూర్తిని ఉయ్యాలలో కూర్చోబెట్టి కార్యక్రమాన్ని నిర్వాహంచారు. కార్యక్రమంలో భాగంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అల్కె బాబు,ఉపాధ్యక్షుడు దేవుకర్ గజ్జు, కమిటీ సభ్యులు శ్రీకారం దత్తాత్రి,బి. సాయినాథ్,పడిపెల్లి లింగన్న,శంకర్ పటేల్,జాంగం రామయ్య,కమిటీ సభ్యులు,సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి,మాజి ఎంపిటిసి నాగలింగం,సిహెచ్. అరవింద్,ప్రకాష్ మహారాజ్,గణేష్ మహారాజ్,బాబు మహారాజు చిమ్మని అరవింద్,దొంతుల గంగాధర్, కాంతు సేట్ మహిళల భక్తులు, భజన కళాకారులు, గ్రామస్తులు పాల్గోన్నారు .

## మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 3, సూర్య మేజర్ న్యూస్.**

ఎండ తీవ్రత పెరగడంతో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు పాత బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన కూడలి వద్ద ప్రతి యేడు లాగానే ఈ సంవత్సరం కూడా మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సేవలో తరిస్తున్న మేము సైతం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, నిర్వాహకులను అభినందించారు. అనంతరం మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ 2015 నుండి నేటి వరకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు మహాయజ్ఞంలా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మేముసైతం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. కాగా చలివేంద్రం మొదటి రోజైనా నేడు స్వర్గీయ చిన్నారి చుక్క సహస్ర జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు మేము సైతం ఆధ్వర్యంలో ప్రజలకు పెరుగన్నం పంపిణీ చేశారు. మేము సైతం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను ప్రయాణికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఎర్ర రాజు, జైన శ్రీధర్, ఉప్పలాంచి చంద్రకాంత్, కొండ వెంకటేష్, ఈర్లపాటి సోమయ్య, కొండ శ్రీనివాస్, పట్టణ ప్రజలు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

